అభయహస్తంను సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 28 : అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించి అభయహస్తం కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మొదటి రోజు జడ్చర్ల మండలంలోని మాచారం, గొల్లపల్లి, నసరుల్లాబాద్, పోలేపల్లి, కిష్టారం, నసరుల్లాబాద్‌తండా గ్రామ పంచాయతీల్లో ఉదయం, సాయంత్రం ఒక్కో గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకుంటున్నారు. గ్రామ సభకు వచ్చే లబ్ధిదారులకు ఏదైన ఆరోగ్య పరమైన సమస్యలు పరీక్షించడానికి డాక్టర్.శివ కాంత్ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలం మాచారంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ రవినాయక్ హాజరై ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనకు సంబంధించి అధికారులు గ్రామాల్లో చేసిన ఏర్పాట్లు బాగున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నారు. అలాగే కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎవరైనా గ్రామసభ నిర్వహించిన రోజు అందుబాటులో లేనిచో జనవరి 6వ తేదీ వరకు వారి దరఖాస్తులను తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జడ్చర్ల మండలంలోని ఆరు గ్రామాల్లో మొత్తం 860 దరఖాస్తులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

దరఖాస్తుల కొరత

అభయహస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభల్లో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తుల కొరత ఏర్పడింది. దరఖాస్తు ఫారంలు అందని వారు జనవరి 6వ తేదీ వరకు గ్రామంలో కార్యదర్శి ద్వారా పొందిన దరఖాస్తులను ఇవ్వాలని సూచించారు. కార్యక్రమాలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జెడ్పీ సీఈవో జ్యోతి, ఎంఈవో మంజులాదేవి, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్. శివకాంత్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతయ్య, ఆర్ఐలు రాఘవేంద్ర, సలావుద్దీన్, మాచారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి, నసరుల్లాబాద్ సర్పంచ్ ప్రణీల్, గొల్లపల్లి సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, పోలేపల్లి సర్పంచ్ చేతన్‌రెడ్డి, కిష్టారం సర్పంచ్ నర్సింహులు, పీఏసీసీఎస్ మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజేందర్‌గౌడ్, బూర్లవెంకటయ్య, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, డిసెంబర్ 28 : మండలంలోని పెద్దరేవల్లి, కేతిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని ఆరు గ్యారెంటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, ఐఏఎస్ అధికారి, జిల్లా మాజీ కలెక్టర్ టీకే. శ్రీదేవి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఎంపీపీ కమ్లీ, తాసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తాసీల్దార్ దేవేందర్ ఉన్నారు.

రాజాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో..

రాజాపూర్, డిసెంబర్ 28 : పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు, ఖానాపూర్ గ్రామాల్లో నిర్వాహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీవో వెంకట్రాములు, డీటీ భరత్‌కుమార్, ఆర్ఐ ఖదీర్, ఏవో నరేందర్, డాక్టర్ మధుసూదన్‌రావు, సర్పంచులు బచ్చిరెడ్డి, మహేశ్వరి, యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కృష్ణయ్య, యాదయ్య, నరహరి, గోవర్ధన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

జడ్చర్ల : మాచారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ రవినాయక్

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, డిసెంబర్ 12 : ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అనురుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు బోయిన్‌పల్లిలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రక్కన దళిత కాలనీలో 600 గజాల ప్రభుత్వం స్థలం కబ్జా గురైందని ఎమ్మెల్యేకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మండలంలో రెండు బృందాలుగా ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, తాసీల్దార్ రాజునాయక్, ఎంపీటీసీలు గౌస్, కాంతమ్మ, రాజిరెడ్డి, శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

అర్హులందరూ అప్లైచేసుకోవాలి

నవాబ్‌పేట, డిసెంబర్ 28 : రాష్ట్రం ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన ఆరుగ్యారెంటీల పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ మల్లికార్జునరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఐదు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా మొత్తం 1,553 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంపీడీవో శ్రీలత, ఏవో కృష్ణకిశోర్, ఎంపీవో భద్రునాయక్, ఇరిగేషన్ ఏఈ అనిల్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ రంగారావు, సర్పంచులు గోపాల్‌గౌడ్, కృష్ణయ్య, జంగమ్మ, పాండురంగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 28 : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మంజుల, తాసీల్దార్ ఘన్సీరామ్ సూచించారు. గురువారం మండలంలోని కాటవరంలో ఉదయం 8 గంటలకు, తిమ్మాయపల్లిలో మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీవో ప్రజాపాలన గ్రామ సభలను ప్రారంభించారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గంలోని చిన్నమునగల్‌చేడ్‌లో, పెద్దమునగల్‌చేడ్ గ్రామాల్లో తాసీల్దార్ ఘన్సీరామ్ ప్రజాపాలన గ్రామసభను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు లబ్ధి చేకూరుస్తాం..

దేవరకద్ర : డోకూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

దేవరకద్ర, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించేందుకు 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని అమలు చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ రవినాయక్ అన్నారు. గురువారం మండలంలోని డోకూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు 6 గ్యారెంటీలను ఇస్తామని చెప్పిన విధంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాల వారీగా దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏదైనా కారణంచేత గ్రామ సభలో దరఖాస్తు సమర్పించాని వారు జనవరి 6వ తేదీలోగా పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి యాదయ్య, మండల ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

కొల్లంపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

దామరగిద్ద/నారాయణపేటరూరల్/ధన్వాడ/నారాయణపేట, డిసెంబర్ 28: ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల ని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నా రు. గురువారం మండలకేంద్రంతో పాటు, కానుకుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వయంగా దరఖాస్తులను తీసుకున్నారు. మండల కేంద్రంలో 829 దరఖాస్తులు, కానుకుర్తిలో 620, ఎల్వాన్‌పల్లిలో 108, అయ్యవారిపల్లి గ్రా మంలో 87 దరఖాస్తులు అందినట్లు ఎం పీడీవో శ్రీధర్ తెలిపారు. నారాయణపేట మండలంలోని కొల్లంపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికారెడ్డి పాల్గొన్నారు. అలాగే కొల్లంపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మా ట్లాడారు. ధన్వాడ మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వ ద్ద గురువారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారు అధికారులు ఇచ్చే రశీదును జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని 19 వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఊరు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో కానుకుర్తి ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్, ఎంపీటీసీ మోనాపురం బస్వరాజ్, జెడ్పీ సీఈవో శైలజ, ఎంపీడీవో వెంకటయ్య, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, ఏపీఎం శకుంతల, డీటీ నారాయణ, ఎంపీవో బాలాజీ, నోడల్ అధికారి శ్రీనివాసులు, తాసీల్దార్ సింధుజా, సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కమిషనర్ సునీత, జెడ్పీ సీఈవో శైలజ, కౌన్సిలర్లు సరిత, సలీం, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

మరికల్, డిసెంబర్ 28 : ప్రజా పాలనతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలతో దరఖాస్తులు తీసుకోవడం అభినందనీయమన్నారు. నూతన రేషన్ కార్డు కోసం తెల్లకాగితంపై దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్‌లో ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో శివకుమార్‌తో పాటు అధికారులు, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, నాయకులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

• జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

భూత్పూర్, డిసెంబర్ 28 : ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మద్దిగట్లలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీపెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభ పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బత్తిన కాంతారెడ్డిని ఆమె అభినందించారు. మరణించిన భార్య సుకన్యా దేవి స్మారకార్థం ఆలయాన్ని నిర్మించడం కాంతారెడ్డి చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే పోతులమడుగులో ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సమస్యలను విన్నవించుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచ్ ప్రియాంకరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు ఆందోళన చెందొద్దు

మక్తల్ అర్బన్, డిసెంబర్ 28 : ప్రజాపాలన దరఖాస్తుల విషయంలో మున్సిపల్ ప్రజలు ఆందోళన చెందొద్దని మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ అన్నారు. మున్సిపాలిటీలోని 13, 1వ వార్డుల్లో ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాసులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, కమిషనర్ బలరాం నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పదహారు వార్డుల్లో ఒక్కొక్క వార్డుకు ప్రత్యేక అధికారిని కేటాయించామని ఆయా వార్డు పుర ప్రజలు ప్రత్యేక అధికారికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు. దరఖాస్తుతోపాటు ఆధార్, రేషన్ , పట్టా పాసుబుక్, గ్యాస్ బుక్, బ్యాంక్ పాసుబుక్ జిరాక్స్ కాపీలను జతపర్చి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ శ్వేత, మల్లికార్జున్, పసుల విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రత్యేక అధికారి బుగ్గయ్య, ఆశావర్కర్లు అంగన్ వాడీలు, అధికారులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పీయూ వీసీ

పాలమూరు, డిసెంబర్ 28 : పాలమూరు విశ్వవిద్యాలయం నూతన క్యాలెండర్‌ను గురువారం పీయూలోని పరిపాలన భవనంలో పీయూ ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్‌రాథోడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు, ఆడిట్ సెట్ డైరెక్టర్ డాక్టర్. మధుసుదన్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. రాజ్‌కుమార్, పీజీ ప్రిన్సిపల్ డాక్టర్. చంద్రకిరణ్, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్. కిశోర్, ప్రొఫెసర్ పిండి పవన్‌కుమార్ ఉన్నారు.

జిల్లాస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

జడ్చర్లటౌన్, డిసెంబర్ 28 : జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి క్రీడల్లో బాదేపల్లి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులను సాధించారు. కబడ్డీ విభాగంలో విజయనాయక్ జట్టు ప్రథమ బహుమతి సాధించగా, హర్ష జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. షాట్‌పుట్‌లో శశికాంత్ అనే విద్యార్థి ప్రథమ బహుమతిని, 600 మీటర్ల పరుగులో ద్వితీయ బహుమతిని దక్కించుకున్నాడు. లాంగ్‌జంప్‌లో వెంకటేశ్, డిస్కస్‌త్రోలో కిట్టు, 200 మీటర్ల రన్నింగ్‌లో రిషిక ప్రథమ బహుమతులను సాధించారు. షాట్‌పుట్‌లో రిషిక రెండో స్థానంలో నిలిచింది. హైజంప్, 400 మీటర్ల రన్నింగ్‌లో ఉమావతి ప్రథమ బహుమతి, లాంగ్‌జంప్‌లో ద్వితీయ బహుమతిని సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. జిల్లాస్థాయి క్రీడల్లో ప్రథమ బహుమతులను దక్కించుకున్న పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

దేవరకద్ర రూరల్(కొకుంట్ల), డిసెంబర్ 28 : అర్హులైన ప్రతి పేదలకు సంక్షేమ ఫలాలు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొకుంట్ల, అప్పంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కొకుంట్ల మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ యాదయ్య, ప్రత్యేకాధికారి భాస్కర్, తాసీల్దార్ ఎల్లయ్య, జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ఎంపీపీ సుజాత, సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, ఎంపీటీసీ కిష్టన్న పాల్గొన్నారు.

6,953 దరఖాస్తులు

ఊట్కూర్, డిసెంబర్ 28 : మున్సిపల్ కేంద్రంతోపాటు ఊట్కూర్, నర్వ, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల్లో గురువారం నిర్వహించిన 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మొత్తం ఐదు గ్యారెంటీలను అమలు చేసేందుకు నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ జాన్ సుధాకర్ ఆధ్వర్యంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు మొత్తం 39 టీంలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి రోజు మొత్తం 6,953 దరఖాస్తులనుస్వీకరించారు.

కోస్గిలో..

కోస్గి, డిసెంబర్ 28 : ప్రజాపాలన కార్యక్రమానికి దరఖాస్తులు వెలువెత్తాయి. కోస్గి మండల కేంద్రంలోని గుండుమాల్, సరంగావుపల్లి, కుమ్మరి కుంట తండా గురువారం మొత్తం 976 దరఖాస్తు చేసుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలోని 16 వార్డుల్లో మొత్తం 1,037 దరఖాస్తులు వచ్చాయని అధికారులుతెలి పారు.

గండీడ్‌లో..

గండీడ్, డిసెంబర్ 28 : గండీడ్ మండలంలో గురువారం ప్రజాపాలన దరఖాస్తులు 522 వచ్చినట్లు తాసీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జంగంరెడ్డిపల్లి, గండీడ్, గొవిందుపల్లి, జానంపల్లి గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. గండీడ్‌లో 260, జంగంరెడ్డిపల్లిలో 97, జానంపల్లిలో 120, గోవిందుపల్లిలో 45 దరఖాస్తులు రాగా నాలుగు గ్రామాల్లో కలిపి ఇతరాలు 20 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, ఏపీవో హరిచంద్రుడుపా ల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, డిసెంబర్ 28: మండలంలోని మొకర్లాబాద్, మంగంపేట్, కంచన్‌పల్లి, సంగాయిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. నాలుగు గ్రామాల్లో కలిపి 648 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ యేసయ్య, ఎంపీవో శంకర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి భత్రునాయక్, ఏపీఎం సునీత, పీఆర్ఏఈ ముతిన్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులుపా ల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

మద్దూర్ (కొత్తపల్లి), డిసెంబర్ 28 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం, మండలంలోని రెణివట్ల, చాపాన్‌చెరువు తండా, సీతానాయక్ తండా తదితర గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలనలో కార్యమానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ అశోక్‌కూమార్ పరిశీలించి గ్రామ సభలో తీసుకోవాల్సిన ఏర్పాట్లు సూచనలు చేశారు. మద్దూర్‌లో 964, రేణిమాట్లలో 595, సీతానాయక్‌తండాలో 40, చాపన్‌చెరువు తండాలో 41దర ఖాస్తులుస్వీ కరించారు.

తొలిరోజు 1,315..

మక్తల్ టౌన్, డిసెంబర్ 28: ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజా పాలన మక్తల్ స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్ అన్నారు. మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలో గురువారం దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. మండలంలో తొలిరోజు మంతన్ గౌడ్‌లో 558, జక్లేర్‌లో 472, పసుపులలో 187, ఎర్వన్‌పల్లిలో 98తో కలిపి మొత్తం 1,315 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ వనజ, ఎంపీపీ వనజమ్మ, ఎంపీడీవో సద్గుణ, తాసీల్దార్ స్వర్ణరాజ్, వ్యవసాయఅ ధికారిపా ల్గొన్నారు

'ప్రజాపాలన' ప్రారంభం

• 19వ వార్డులో కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్‌టౌన్/దేవరకద్ర, డిసెంబర్ 28 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను ఆర్డీవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, అర్బన్ తాసీల్దార్ రాధాకృష్ణ, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు. 11వ వార్డులో పాతపాలమూరు ఎస్సీ కమ్యూనిటీహాల్ , 23వ వార్డు మల్లిపర్వస్ కమ్యూనిటీ హాల్ దోబివాడ, 44వ వార్డు మహిళా మండలిభవన్, దూద్‌ఖాన బండ్లగేరి, 49 వ వార్డు ఓల్డ్ మున్సిపల్ గెస్ట్‌హౌజ్, ర్వాల్వేస్టేషన్ వద్ద, 1వ వార్డు తిమ్మాసానిపల్లి వార్డు కార్యాలయం, 3వ వార్డు అప్పన్నపల్లివార్డు కార్యాలయం, 5వ వార్డు ఎనుగొండ వార్డు కార్యాలయం, 19వ వార్డు మహిళా కమ్యూనిటీ హాల్, షాషాబ్‌గుట్ట తండాలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. 19వ వార్డు షాషాబ్‌గుట్ట కేంద్రాన్ని కలెక్టర్ రవినాయక్ పరిశీలించారు. దరఖాస్తును పూర్తి సమాచారంతో జాగ్రత్తగా నింపాలని సూచించారు. జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ఒక వేళ ఏదైన కారణంతో దరఖాస్తు అందజేయకపోతే జవవరి 6వ తేదీ వరకు సంబంధిత వార్డు అధికారికి దరఖాస్తు అందజేయాలని సూచించారు. 3 మున్సిపాలిటీలో 48 బృందాలను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు 8వార్డులో 11,585ఇండ్లకు సంబంధించి 116 కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు.

19వ వార్డులో కొంత సేపు దరఖాస్తులు అలస్యం కావటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి దరఖాస్తులు ఫారాలు తెప్పించారు.

ప్రజాపాలన ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

భూత్పూర్, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 10, 4 3వ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎవ్వరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా అందరూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్ని, తాసీల్దార్ రాజు, కమిషనర్ నూరుల్‌నజీబ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం నాగమ్మ, రామకృష్ణ, బాలకోటి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి దరఖాస్తుల స్వీకరణ వివరాలు

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 28: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం 18, 33, 43, 46 వార్డుల్లో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు 6, 7, 13, 16వ వార్డుల్లో ఉంటుందని పేర్కొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్ ఉద్యోగ మేళా

పాలమూరు, డిసెంబర్ 28 : హైదరాబాద్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో డెలివరీ బాయ్స్, టెలీకాలింగ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర పోస్టుల్లో మొత్తం 900 ఖాళీల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 29, 30తే